

ఎంజీఎంలో వైద్య సేవలు అధ్వానం

వరంగల్‌లోని మహాత్మాగాంధీ మెమోరియల్ (ఎంజీఎం) దవాఖానలో వైద్య సేవలు అధ్వానంగా మారాయి. వరంగల్ నగరాన్ని హెల్త్ సిటీగా మార్చే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. ఎనిమిది నెలలుగా ఎంజీఎంకు కొత్తగా వైద్య పరికరాలు రాలేదు. ఉన్నవాటి నిర్వహణనూ పట్టించుకోవడం లేదు. వ్యాధుల నిర్ధారణ పరీక్షలు అరకొరగానే నిర్వహిస్తున్నారు. దీంతో పరీక్షల కోసం పేద రోగులు ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. –వరంగల్



ముసుగుకప్పి మృతదేహాన్ని బైక్‌పై తరలిస్తున్న నిందితులు

హత్యచేసి.. ఆపై బైక్‌పై తీసుకెళ్లి

రాజోళి, జూలై 29 : భూతగాదాల కారణంగా దాయాదులు తమ సోదరుడిని హతమార్చారు. మృతదేహాన్ని మరోచోట పడేసేందుకు ముసుగు కప్పి బైక్‌పై తరలించారు. కొందరు వీడియోలు, ఫొటోలు తీయడంతో ఈ ఘటన వెలుగుచూసింది.ఈ హత్య జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్దధన్వాడలో సోమవారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. పెద్ద ధన్వాడకు చెందిన దుబ్బన్న, శేషిరెడ్డి(49), నాగిరెడ్డి అన్న దమ్ములు. వీరు ముగ్గురి మధ్య గత 12 ఏండ్లుగా భూతగాదాలు ఉన్నాయి. కొంతకాలం కిందట దుబ్బన్న ఊరు వదిలి వెళ్లిపోయాడు. నాగిరెడ్డి, శేషిరెడ్డి మాత్రం గ్రామంలోనే ఉంటున్నారు. వీరిమధ్య గొడవలు మరింత పెరిగాయి. ఈ క్రమంలో నాగిరెడ్డి, దుబ్బన్న కొడుకు మహేశ్ సోమవారం శేషిరెడ్డిని హత్యచేసి.. ఏపీలోని కర్నూల్ జిల్లా కొత్తకోట శివారులో మృతదేహాన్ని పడేసేందుకు బైక్‌పై తీసుకెళ్లారు. బైక్‌పై మధ్యలో ముసుగు కప్పి మృతదేహాన్ని తీసుకెళ్లడంతో.. అనుమానం వచ్చిన కొందరు వ్యక్తులు సెల్‌ఫోన్‌లో ఫొటోలు, వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్ట్‌చేశారు. ఈ ఘటనపై కొత్తకోట వాసులు కర్నూల్ జిల్లా సీ బెళగల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో దర్యాప్తు చేస్తున్నారు.

దరఖాస్తు చేయకున్నా కౌన్సెలింగ్‌లో పేరు

- 2021, 22 బ్యాచ్‌ల నర్సుల ఆందోళన
- గ్రేడ్-1 ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ల కౌన్సెలింగ్‌పై మౌనం

హైదరాబాద్, జూలై 29 (నమస్తేతెలంగాణ): నర్సింగ్ కౌన్సెలింగ్‌లో గందరగోళం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. దరఖాస్తు చేయకపోయినా కౌన్సెలింగ్‌లో పేరు వచ్చిందని ఏడో జోన్ పరిధిలోని 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన పలువురు నర్సింగ్ ఆఫీసర్లు వాపోతున్నారు. మంగళవారం జరిగే కౌన్సెలింగ్‌కు సంబంధించి అధికారులు ఏడో జోన్‌లోని నర్సుల సీనియార్టీ జాబితాను విడుదల చేశారు. ఇందులో దాదాపు 25మంది 2021 బ్యాచ్‌కు చెందినవారు ఉన్నారు. బదిలీ కోసం వారు రిక్వెస్ట్ చేసుకున్నట్టు అందులో పేర్కొన్నారు. జాబితాలో తమ పేర్లు చూసుకొని పలువురు అభ్యర్థులు అవాక్కవుతున్నారు. బదిలీ కోసం తాము దరఖాస్తు చేసుకోలేదని, అయినా తమ పేరు ఎలా వచ్చిందో తెలియదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఉద్యోగంలో చేరి కనీసం మూడేండ్లు కూడా పూర్తికాలేదని చెప్తున్నారు. ప్రొబేషనరీ కాలం కూడా పూర్తి కాని వీరు.. కౌన్సెలింగ్‌కు వెళ్లాలో, లేదో తెలియక సతమతం అవుతున్నారు.

టీవీవీపీ ఉద్యోగుల పేర్లు డీపీహెచ్ జాబితాలో..

డీపీహెచ్ పరిధిలో జరుగుతున్న బది'లీల'ల్లో మరొకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల విడుదల చేసిన ఏడో జోన్‌లోని ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ–2 సీనియార్టీ లిస్ట్‌లో టీవీవీపీ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులను కూడా చేర్చారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సత్యానారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సంహిత కుమారి పేర్లను సీనియార్టీ జాబితాలో చేర్చారు. దీంతో వారు అవాక్కయ్యారు. తాము డీపీహెచ్ పరిధిలోకి రామంటూ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో డీఎంహెచ్‌వో స్పందించి.. వారిని సీనియార్టీ జాబితా నుంచి తొలగించాలంటూ డీపీహెచ్‌కు లేఖ రాశారు. మరోవైపు ఫార్మసిస్ట్ గ్రేడ–1, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ–1 ఉద్యోగుల బదిలీపై ఉత్కంఠ కొనసాగుతున్నది. గతంలో వారికి కౌన్సెలింగ్ ప్రారంభించినా.. మధ్యలోనే ఆపేశారని చెప్తున్నారు. వారికి తిరిగి కౌన్సెలింగ్ నిర్వహిస్తారో లేదో తెలియడం లేదని చెప్తున్నారు.

పదోన్నతుల్లో గందరగోళం

- సీనియారిటీ లిస్టులో పేరు గల్లంతు
- రెండు నెలల్లో రిటైర్మెంట్ కానుండగా.. పదోన్నతికి నోచుకోని ఓ ఉపాధ్యాయురాలు

రంగారెడ్డి, జూలై 29 (నమస్తే తెలంగాణ): జిల్లా విద్యాశాఖ రెండు రోజుల క్రితం విడుదల చేసిన సీనియారిటీ జాబితాలో లోపాలు చోటుచేసుకున్నాయని ఉపాధ్యాయ వర్గాలు వాపోతున్నాయి. ముఖ్యంగా.. సీనియారిటీ లిస్టులో ఓ ఉపాధ్యాయురాలి పేరు చివరి నిమిషంలో గల్లంతుకావడంతో రెండు నెలల్లో రిటైర్మెంట్ కాబోతున్న సదరు ఉపాధ్యాయురాలికి తీవ్ర అన్యాయం జరిగినట్లయింది. గత నెలలో చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ తర్వాత మిగిలిపోయిన ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ 60 మంది ఉపాధ్యాయులకు సంబంధించిన సీనియారిటీ లిస్ట్‌ను ఇటీవల విడుదల చేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ రాజీవ్ గృహకల్పలోని ఎంపీపీఎస్‌లో ఎస్జీటీగా పనిచేస్తున్న కే అలివేలు ప్రమోషన్ కోసం దరఖాస్తు చేసుకోగా.. అధికారులు సీనియారిటీ లిస్ట్‌లో చేర్చి జాబితాను విడుదల చేశారు. అందులో మొదటి పేరు సదరు టీచర్‌దే కాగా.. ఆదివారం వెబ్ ఆప్షన్‌కు గడువు ముగియనుండగా..ఆప్షన్ పెట్టుకునేందుకు పోర్టల్‌లో చూడగా అలివేలు పేరు కన్పించలేదు. అభ్యంతరాలు రావడం వల్ల జాబితా నుంచి పేరు తొలగించినట్టు అధికారులు చెబుతున్నారని సదరు ఉపాధ్యాయురాలు ఆవేదన వ్యక్తం చేశారు. 1988లో టీచర్‌గా నియమితులైన అలివేలు మరో రెండు నెలల్లో ఉద్యోగ విరమణ పొందనున్నారు. పదోన్నతి కోసం తాను పెట్టుకున్న దరఖాస్తును డీఈవో స్వీకరించి జాబితాలో చేర్చిన తరువాత తొలగించడం అన్యాయమని ఆమె పేర్కొన్నారు. డీఈవో సుశీందర్‌రావును వివరణ కోరగా.. అలివేలు దరఖాస్తుపై అభ్యంతరాలు రావడంతో జాబితా నుంచి పేరును తొలగించినట్టు తెలిపారు.

ఎస్సై ఓ యువకుడిని విచక్షణా రహితంగా కొడుతుండగా సీసీ కెమెరాలో నమోదైన దృశ్యం

నాగర్‌కర్నూల్‌లో ఎస్సై వీరంగం

- వాహనానికి అడ్డొచ్చాడని యువకుడిపై పిడిగుద్దులు
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నాగర్‌కర్నూల్, జూలై 29 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి ఓ ఎస్సై వీరంగం సృష్టించాడు. తన వాహనానికి ద్విచక్ర వాహనంతో అడ్డుగా వచ్చాడన్న కారణంతో పట్టణానికి చెందిన యువకుడిపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. కాళ్లతో తొక్కుతూ పిడిగుద్దులు కురిపించాడు. ఈ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో వస్త్ర వ్యాపారం నిర్వహిస్తున్న మిడిదొడ్డి రంజిత్ ఆదివారం రాత్రి దుకాణం మూసివేసి బైక్‌పై ఇంటికి బయల్దేరాడు. హౌసింగ్ బోర్డులో ఇంటి వైపునకు మళ్లే క్రమంలో సివిల్ డ్రెస్‌లో ఉన్న పాన్‌గల్ ఎస్సై కల్యాణ్‌రావు కారు (టీఎస్ 31డీ 4445)లో అక్కడే యూటర్న్ చేసే సమయంలో రెండు వాహనాలు ఎదురుపడ్డాయి. ఆగ్రహానికి గురైన సదరు ఎస్సై పోలీస్ కారుకే అడ్డం వస్తావా? అంటూ రంజిత్‌తో గొడవకు దిగాడు. ఇరువురి మధ్య మాటామాటా పెరగడంతో ద్విచక్ర వాహనదారుడిపై దాడి చేశాడు. ఈ క్రమంలో మెడలోని చైన్ తెగిపోవడంతో ఎస్సై మరింత కోపోద్రిక్తుడయ్యాడు. యువకుడిపై పిడిగుద్దులు కురిపించడంతోపాటు కిందపడేసి బూటు కాళ్లతో తొక్కాడు. అక్కడి నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి మళ్లీ దాడి చేసినట్టు బాధితుడు పేర్కొన్నాడు. ఈ విషయమై సదరు ఎస్సై కల్యాణ్‌రావును వివరణ కోరగా యువకుడు తాగి బైక్ నడిపాడని తెలిపాడు. యువకుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై గోవర్ధన్ తెలిపారు. దాడి దృశ్యాలు అక్కడే ఉన్న సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.

చినజీయర్‌స్వామి 'ప్రజ్ఞావికాస్' పోటీలు

హైదరాబాద్, జూలై 29 (నమస్తే తెలంగాణ) : చినజీయర్ స్వామి ప్రజ్ఞా వికాస్ ద్వారా 'మాతృభూమికి కృతజ్ఞత, సీమ సంరక్షణ దళాలకు కృతజ్ఞత, స్వాతంత్ర్య సమరయోధులకు కృతజ్ఞత' పై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్టు ప్రజ్ఞా టీమ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనడం కోసం ఒక దానిని ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం పాఠశాలవారీగా ఈ నెల 31లోపు పోటీలు నిర్వహించి ఇద్దరిని ఎంపిక చేయాలి. ఎంపికైన విద్యార్థులకు ఆగస్టు 2, 3 తేదీల్లో జిల్లా పరిధిలో పోటీలు నిర్వహించాలి. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు చినజీయర్‌స్వామి ఆగస్టు 7న బహుమతులు ప్రదానం చేస్తారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఆగస్టు 7న ముచ్చింతల్‌లోని చినజీయర్ స్వామి ఆశ్రమంలో మొదటి బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు అందజేస్తారు.

స్టేట్ క్యాడర్‌గానే పరిగణించి బదిలీల్లో అవకాశం కల్పించాలి

ప్రభుత్వానికి మైనార్టీ గురుకుల ప్రిన్సిపాళ్ల విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 29 (నమస్తే తెలంగాణ): స్టేట్ క్యాడర్‌గా తమను పరిగణించి బదిలీల్లో అవకాశం కల్పించాలని తెలంగాణ మైనార్టీ గురుకుల సొసైటీ ప్రిన్సిపాళ్లు తమ సొసైటీ కార్యదర్శిని కోరారు. 2017లో టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా తాము మైనార్టీ గురుకులాల్లో ప్రిన్సిపాళ్లుగా నియమితులమయ్యామని, ఆ తర్వాత కొన్ని రోజులకే తమ సొసైటీ పాఠశాలలన్నింటినీ కళాశాలలుగా మార్చడంతో వాటి ప్రిన్సిపాళ్లుగా తమను అప్‌గ్రేడ్ చేశారని సోమవారం ఓ ప్రకటనలో వివరించారు. నాటి నుంచి నేటి వరకు తమకు గ్రేడ్–1 స్కేలునే చెల్లిస్తున్నారని, ఈ ఏడాది మే వరకు ఇంక్రిమెంట్లను కూడా గ్రేడ్–1 స్కేల్ ప్రకారమే ఇచ్చారని తెలిపారు. గతంలో లోకల్ క్యాడర్‌గా ఉన్న తమను స్టేట్ క్యాడర్‌గా పూర్వపు సొసైటీ కార్యదర్శి పరిగణించడంతోపాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సీనియార్టీ జాబితాను కూడా ఆ విధంగానే రూపొందించారని పేర్కొన్నారు. కానీ, గత నిర్ణయాలను, ఆదేశాలను ప్రస్తుత సెక్రటరీ పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

నేడు అసెంబ్లీ ముట్టడి

- సమగ్ర శిక్ష అభియాన్ పథకం ఉద్యోగుల పిలుపు

హైదరాబాద్, జూలై 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని విద్యాశాఖలో సమగ్ర శిక్ష అభియాన్ పథకంలో పనిచేస్తున్న దాదాపు 19 వేల మంది మినిమమ్ టైమ్ స్కేల్ (ఎంటీఎస్) ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు వరంగల్ వేదికగా తమకు న్యాయం చేస్తామని, బేసిక్ పే అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఇంతవరకు హామీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు మల్లేశం మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసే దాకా ప్రభుత్వంపై నిరసన తెలుపుతామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడి చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'వ్యవసాయ బదిలీలు' మళ్లీ వాయిదా

ఆగస్టు 15 వరకు గడువు

హైదరాబాద్, జూలై 29 (నమస్తే తెలంగాణ) : వ్యవసాయశాఖలో ఉద్యోగుల బదిలీలు మళ్లీ వాయిదాపడ్డాయి. అధికారులు రుణమాఫీ ప్రక్రియలో బిజీగా ఉండడంతో కౌన్సెలింగ్‌కు సమయం సరిపోవడం లేదని ప్రభుత్వానికి చెప్పినట్టుగా తెలిసింది. దీంతో ఆగస్టు 15 వరకు సమయం ఇవ్వాలని కోరగా, అందుకు ప్రభుత్వం అంగీకరించినట్టు సమాచారం. వాస్తవానికి ఈనెల 24న బదిలీల ప్రక్రియ ముగిసింది. అయితే వ్యవసాయ శాఖలో రుణమాఫీ ప్రక్రియ బదిలీలపై ప్రభావం చూపడంతో ఈ నెల 31వరకు గడువు పెంచారు. తాజాగా అదే సమస్య ఉత్పన్నం కావడంతో మరోసారి గడువును పొడిగించారు. ప్రభుత్వ తీరుపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.



విజయవంతమైన 5వ వారం
KALKI
సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 (3డి)
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 10.45,2.15,5.50,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
తాక్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.30,2.30,6.30,9.30
సర్తక్కి ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.15,6.00,9.15
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15PM
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.05,10.40
ఎఎఎ - అమీర్‌పేట్ 10.05,1.25,3.50,7.10,10.15
పినిస్టోన్‌నెట్ - కొంపల్లి 12.45,4.00,7.10,10.35PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.00,4.15,7.30,10.40PM
రాధిక 70 ఎ/సి - కాప్రా 4.05,7.20,10.40PM
జెపి పినిమా - చందానగర్ 10.15,1.15,4.25,7.30,10.35
పినిమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.30,4.20,7.15,10.25
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 12.45,4.00,7.10,10.35PM
షా - చింతల్ 6.15PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.50,5.00,10.20PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,6.30,10.15PM
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.05,7.20,11.00PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 4.30PM
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 4.40PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.05PM
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 9.40,